# సండ్ర గెలుపు కోరుతూ ఇంటింటి ప్రచారం





సత్తుపల్లి : రేజర్లలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు, 4వ వార్డులో ప్రచారం, వేంసూరు : మర్లపాడులో బీఆర్ఎస్ నాయకుల ప్రచారం

సత్తుపల్లి, అక్టోబర్ 26 : బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య విజయాన్ని కోరుతూ బీఆర్ఎస్ నాయకులు గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పట్టణంలోని నాల్గవ వార్డులో కౌన్సిలర్ మట్టా ప్రసాద్ ఆధ్వర్యంలో, రేజర్లలో బీఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో ఇంటింటికి తిరుగుతూ బీఆర్ఎస్ మేనిఫెస్టో, అభివృద్ధి, సంక్షేమ కరపత్రాలను పంపిణీ చేస్తూ ప్రచారం చేశారు. కార్యక్రమంలో నాయకులు కొంగర రమేశ్, బుడేన్, మిద్దే శ్రీను, వలీలతో పాటు భీమిరెడ్డి గోపాలరెడ్డి, దేశిరెడ్డి సత్యనారాయణరెడ్డి, గుర్రాల సురేశ్, దేశిరెడ్డి నాగిరెడ్డి, చింతల సురేందర్‌రెడ్డి, కంభంపాటి రాంబాబు, మద్దికుంట్ల శ్రీను, చింతల సత్యనారాయణరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

### సండ్ర గెలుపుతోనే నియోజకవర్గ అభివృద్ధి

పెనుబల్లి, అక్టోబర్26: వీ.ఎం.బంజర గ్రామపంచాయతీ పరిధిలోని బేడా బుడగబంజరకాలనీలో బీఆర్ఎస్ పార్టీ పథకాలను ముఖ్యాంశాలు వివరిస్తూ సండ్రను ఎమ్మెల్యేగా గెలిపించుకుందామని బీఆర్ఎస్ నాయకులు గురువారం ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి భూక్యా ప్రసాద్ మాట్లాడుతూ నియోజకవర్గ సమస్యలపై అవగాహన ఉన్న నాయకుడినే గెలిపించాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు వంగ గిరిజాపతి, మల్లెల శ్రీను, పాస్తం బాలకృష్ణ, తురపాటి జగన్నాథం, వేముల బాబురావు, సురేశ్, గంధం దుర్గయ్య, గాబ్రియేలు, పర్వతం గంగరాజు, పత్తి ఏసుబాబు, రేపల్లె బాలకృష్ణ, బోడపట్ల శివ తదితరులు పాల్గొన్నారు.



తల్లాడ : ప్రచారంలో బీఆర్ఎస్ నాయకులు

తాళ్లపెంటలో కనకదుర్గ అమ్మవారి విగ్రహం వద్ద బీఆర్ఎస్ నాయకులు గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే సండ్ర గెలుపొందాలని అమ్మవారికి పూజలు చేశారు. బీఆర్ఎస్ నాయకులు కొత్తగుండ్ల అప్పారావు, సీతారాములు, గువ్వల వెంకటరెడ్డి, బండి రాఘవులు తదితరులు పాల్గొన్నారు.

వేంసూరు, అక్టోబర్26: మర్లపాడు గ్రామంలో బీఆర్ఎస్ మ్యానిఫెస్టో కాపీలను ఇంటింటికి అందిస్తూ కారు గుర్తుపై ఓటు వేసి నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి సండ్రను అఖండ మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ నాయకులు గురువారం ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు గుండ్ర సోమిరెడ్డి, మందపాటి వేణుగోపాలరెడ్డి, దూబా శ్రీనివాసరెడ్డి, ఒగ్గు రామ్మోహన్‌రెడ్డి, దోర్నాల వేణుగోపాల్‌రెడ్డి, మందపాటి కోటిరెడ్డి, మిట్టపల్లి కృష్ణ, సాదు శివ, కొమ్ము విజయశేఖర్, మారేషులు సాంబ, మల్లాది తిరుపతిరావు, దారా శ్రీనివాసరావు, పూరేటి సూరి తదితరులు పాల్గొన్నారు.

తల్లాడ, అక్టోబర్26: తల్లాడ పట్టణంలో బీఆర్ఎస్ నాయకులు గురువారం రాత్రి విస్తృత ప్రచారం నిర్వహించారు. సత్తుపల్లి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి సండ్ర వెంకటవీరయ్య విజయాన్ని కాంక్షిస్తూ గడపగడపకు తిరుగుతూ బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ కారు గుర్తుపై ఓటు వేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో నాయకులు దూపాటి భద్రరాజు, బొడ్డు వెంకటేశ్వరరావు, జీ.వీ.ఆర్, గుండ్ల వెంకటి, దగ్గుల రాజశేఖర్‌రెడ్డి, తేళ్లూరి రఘు, రంగారావు, ఇజ్జగాని గోవిందరావు, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.



పెనుబల్లి : వీ.ఎం.బంజరలో బీఆర్ఎస్ నాయకుల ప్రచారం

## బీఆర్ఎస్‌పై దుష్ప్రచారాలను తిప్పికొట్టాలి

**ఎంపీ నామా నాగేశ్వరరావు, ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య**




సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ నామా, ఎమ్మెల్యే సండ్ర

కల్లూరు, అక్టోబర్ 26 : నియోజకవర్గవ్యాప్తంగా ప్రభుత్వ పథకాలు, ప్రజాప్రతినిధులపై సోషల్ మీడియాలో దుష్ప్రచారాలు చేస్తున్న వ్యక్తులకు సోషల్ మీడియా వారియర్స్ బుద్ధిచెప్పాలని ఎంపీ నామా నాగేశ్వరరావు, ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య అన్నారు. నియోజకవర్గస్థాయి సోషల్ మీడియా వారియర్స్ జిల్లా అధ్యక్షుడు చింతనిప్పు కృష్ణచైతన్య, మండల యువజన విభాగం అధ్యక్షుడు పెడకంటి రామకృష్ణల ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన సమావేశంలో ముఖ్య అతిథులుగా మాట్లాడారు. ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలను కొందరు వ్యక్తులు, ప్రతిపక్ష నాయకులు కొందరిని కూలీలుగా పెట్టుకుని సోషల్ మీడియాలో వ్యతిరేక ప్రచారాలు చేస్తున్నారని, వారిని గమనించి సరైన రీతిలో తిప్పికొడుతూ గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధిని సోషల్ మీడియా ద్వారా ప్రజలకు వివరించాలని సూచించారు. సమావేశంలో సోషల్ మీడియా మండలాల ప్రతినిధులు, సభ్యులు అంజి, సీహెచ్.కిరణ్, కట్టా అజయ్‌బాబు, పాలెపు రామారావు, లక్కినేని రఘు, బోబోలు లక్ష్మణరావు, కాటంనేని వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## 'సాయిస్ఫూర్తి' విద్యార్థుల ప్రతిభ

సత్తుపల్లి రూరల్, అక్టోబర్ 26 : జేఎన్‌టీయూ హైదరాబాద్ వారు ప్రకటించిన బీటెక్ మొదటి సంవత్సరం పరీక్షా ఫలితాల్లో గంగారం సాయిస్ఫూర్తి ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించినట్లు ప్రిన్సిపాల్ ఊటుకూరి శేషారత్నకుమారి గురువారం తెలిపారు. వీరిని కళాశాల చైర్మన్, రాజ్యసభ సభ్యుడు బండి పార్థసారథిరెడ్డి, విపాసన ఎడ్యుకేషనల్ ట్రస్టీ బండి అన్విద, కరస్పాండెంట్ దాసరి ప్రభాకర్‌రెడ్డి, చీఫ్ కౌన్సిలర్ కేవీ.జవహర్ తదితరులు అభినందించారు.

## 15వ బెటాలియన్ పోలీసుల బైక్ ర్యాలీ



బైక్ ర్యాలీని ప్రారంభిస్తున్న కమాండెంట్ వెంకటరాములు

సత్తుపల్లి రూరల్, అక్టోబర్ 26 : అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకుని గంగారం 15వ బెటాలియన్ ఆధ్వర్యంలో దేశ శాంతిభద్రతల రక్షణ కోసం విధినిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసు అమరవీరుల ఆత్మశాంతి కోసం గురువారం బైక్ ర్యాలీని నిర్వహించారు. ర్యాలీని కమాండెంట్ వెంకటరాములు జెండా ఊపి ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో బెటాలియన్ సహాయ దళాధిపతులు ఎం.ఉదయ్ భాస్కర్‌రావు, ఆర్.నాగేశ్వరరావు, ఆర్ఐలు, ఆర్ఎస్సైలు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో చేరిక



పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య

కల్లూరు, అక్టోబర్ 26 : బీఆర్ఎస్ అధినేత ముఖ్యమంత్రి కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు చూసి ఆకర్షితులై కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో పలువురు చేరుతున్నారని ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య అన్నారు. పాయపూర్ గ్రామానికి చెందిన పది కుటుంబాలు ఆయన సమక్షంలో గురువారం పార్టీలో చేరగా వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించి మాట్లాడారు. అనంతరం ఎమ్మెల్యే సండ్ర మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రతి లబ్దిదారునికి అందించడమే తమ ధ్యేయమన్నారు. నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అగ్రగామిగా నిలిపి అభివృద్ధి పథంలో నడిపిస్తామన్నారు. కార్యక్రమంలో ఊటుకూరి రాము, తాళ్లూరి రమేశ్, మేకల తిరుపతి, గోపి, పుల్లారావు ఉబ్బన శ్రీనాధ్, జమలయ్య, కోట రామకోటయ్య, బసవయ్య, సురేశ్, పాలకుర్తి సురేశ్ పాల్గొన్నారు.

## సీఎం కేసీఆర్ సభను జయప్రదం చేయండి

తల్లాడ, అక్టోబర్26: కల్లూరులో నవంబర్ 1న జరిగే సీఎం కేసీఆర్ సభను జయప్రదం చేయాలని జిల్లా యూత్ అధ్యక్షుడు చింతనిప్పు కృష్ణచైతన్య తెలిపారు. నారాయణపురం గ్రామంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రెడ్డెం వీరమోహన్‌రెడ్డి నివాసంలో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా మాట్లాడుతూ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి సండ్ర వెంకటవీరయ్య విజయాన్ని కాంక్షిస్తూ గడపగడపకు బీఆర్ఎస్ మ్యానిఫెస్టో నినాదంతో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు శీలం శ్రీనివాసరెడ్డి, సోషల్ మీడియా మండల అధ్యక్షుడు దూపాటి నరేష్‌రాజు, యూత్ మండల ప్రధాన కార్యదర్శి కాంపాటి శశికుమార్, యువజన విభాగం ప్రచార కార్యదర్శి పమ్మి కృష్ణారావు, సత్తుపల్లి నియోజకవర్గ సోషల్ మీడియా వినుకొండ వెంకటేశ్వరరావు, పట్టణ అధ్యక్షుడు జీ.వీ.ఆర్, ఉపసర్పంచ్ గుండ్ల వెంకటి, యూత్ నాయకులు సురేష్, శివ, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న చింతనిప్పు కృష్ణచైతన్య

## మద్యం విక్రేతలపై బైండోవర్ కేసులు

సత్తుపల్లి, అక్టోబర్ 26 : అక్రమంగా మద్యం విక్రయిస్తున్నారనే కారణంతో పెనుబల్లి మండలానికి చెందిన 42 మంది మద్యం విక్రేతలను తహశీల్దార్ ఎదుట గురువారంహాజరుపర్చి వారిపై బైండోవర్ కేసులు నమోదు చేసినట్లు ఎక్సైజ్ సీఐ రాజశేఖరరావు తెలిపారు. బైండోవర్ అయిన వారు తిరిగి మద్యం అమ్మకాలు చేపడితే వారికి రూ.లక్ష జరిమానా, 6నెలలు జైలుశిక్ష విధిస్తామనిన్నారు. సత్తుపల్లి మండలంలోని గంగారం గ్రామానికి చెందిన ఓ వ్యక్తి అక్రమంగా మద్యం అమ్మకాలు జరుపుతున్నారని తెలియడంతో ఆయనపై కేసునమోదు చేసినట్లు తెలిపారు. అక్రమ మద్యం, నాటుసారా, గంజాయి నిర్మూలనకు కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నామని, అలాంటి విక్రయాలు జరిపిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సీతారామరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

### రక్షణతో కూడిన విధులు నిర్వహించాలి : జీఎం



మాట్లాడుతున్న జీఎం షాలెం రాజు

సత్తుపల్లి టౌన్, అక్టోబర్ 26 : ప్రతి ఉద్యోగి, కార్మికుడు రక్షణతో కూడిన విధులు నిర్వహిస్తే ఆ కుటుంబాల్లో ఆనందం నిండుతుందని కొత్తగూడెం ఏరియా జీఎం షాలెం రాజు అన్నారు. జేవీఆర్ ఓసీలో 54వ వార్షిక రక్షణ పక్షోత్సవాల కార్యక్రమంలో గురువారం ఆయన జేవీఆర్ ఓసీ పీవో వెంకటాచారితో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. తొలుత తనిఖీ బృందం కన్వీనర్ ఎం.సురేశ్ రక్షణ పతాకం ఎగురవేసి ఉద్యోగులతో కలిసి రక్షణ ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో జనరల్ మేనేజర్ ఎం.నరేశ్, రక్షణ తనిఖీ టీం కన్వీనర్ కుమారస్వామి, అధికారులు కోటిరెడ్డి, శ్యాంసుందర్, వేలాద్రి, బి.దేశాయ్, సునీల్‌కుమార్, లింకన్ రాజేశ్, మునేశ్వరరావు, ఉదయభాను, శర్మ, పి.నర్సింహారావు, లక్ష్మణమూర్తి, దుర్గాప్రసాద్, రామదాసు, దేవదాస్ పాల్గొన్నారు.

## లారీ ఢీకొని మహిళ మృతి

సత్తుపల్లి రూరల్, అక్టోబర్ 26 : లారీ ఢీకొని మహిళ మృతిచెందిన సంఘటన పట్టణంలో గురువారం చోటుచేసుకున్నది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... రేజర్ల ఎస్సీ కాలనీకి చెందిన తడికమళ్ల సంధ్యారాణి(28) అనారోగ్యంతో ఉండటంతో భర్త చిన్న అంజయ్యతో కలిసి సత్తుపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స చేయించుకుని తిరిగి తమ ద్విచక్రవాహనంపై స్వగ్రామానికి వెళ్లే క్రమంలో పట్టణంలో చెక్‌పోస్టు వద్ద ఖమ్మం నుంచి అశ్వారావుపేట వైపు వెళుతున్న లారీ వెనుకనుంచి ఢీకొట్టింది. ఈ ఘటనలో సంధ్యారాణి అక్కడికక్కడే మృతిచెందగా భర్త చిన్న అంజయ్యకు కాళ్లకు తీవ్రంగా గాయాలవడంతో స్థానికులు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతురాలికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఆలయంలో హుండీ చోరీ

తల్లాడ, అక్టోబర్26: కుర్నవల్లి గ్రామంలో కొలువైన స్వయంబు శ్రీగోదాదేవీ సమేత శ్రీవెంకటాచలపతి దేవాలయంలో బుధవారం అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తులు ఆలయంలో ప్రవేశించి హుండీ తాళాలు పగలగొట్టి నగదును చోరీ చేశారు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గురువారం ఉదయం ఆలయంలోకి వచ్చిన పూజారీ వరప్రసాదాచార్యులకు హుండీ లాకులు తొలగించి ఉండటంతో దొంగతనం జరిగిందని గ్రహించి వెంటనే గ్రామస్తులకు సమాచారం ఇచ్చినట్లు తెలిపారు.